నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

శుక్రవారం 1 డిసెంబర్ 2023 | FRIDAY, DECEMBER 1, 2023 | JAGTIAL | పేజీలు : 8 PAGES



ఓటు వేసిన అనంతరం సిరా గుర్తును చూపుతున్న ధర్మపురి, జగిత్యాల, కోరుట్ల, చొప్పదండి, వేములవాడ, అభ్యర్థులు కొప్పుల ఈశ్వర్, డాక్టర్ సంజయ్ కుమార్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, సుంకె రవిశంకర్, చల్మెడ లక్ష్మీనరసింహారావు

## జిల్లాలో పోలింగ్ శాతం 74.87

గురువారం సాయంత్రం 5 గంటల వరకు నియోజకవర్గాల వారీగా నమోదైన పోలింగ్ శాతం వివరాలు

| నియోజకవర్గం | పోలింగ్ శాతం |
|---|---|
| కరీంనగర్ | 64.17 |
| మానకొండూర్ | 75.12 |
| హుజూరాబాద్ | 70.23 |
| చొప్పదండి | 70.25 |
| జగిత్యాల | 73.54 |
| కోరుట్ల | 73.69 |
| ధర్మపురి | 77.5 |
| సిరిసిల్ల | 73.42 |
| వేములవాడ | 78.43 |
| పెద్దపల్లి | 67.01 |
| రామగుండం | 67.21 |
| మంథని | 74.12 |



కోరుట్ల : ఓటు వేసిన అనంతరం సిరా గుర్తును చూపుతున్న యువతి

జగిత్యాలలో ఓటు వేసిన అనంతరం సిరా గుర్తును చూపుతున్న కలెక్టర్ యాస్మిన్ భాషా



మల్యాల: ఒగులాపూర్‌లో క్యూలో మహిళలు



ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలకు తరలిస్తున్న సిబ్బంది

..2లో

# ముగిసిన సమరం

## అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

- ఉమ్మడి జిల్లాలో సజావుగా ఓటింగ్
- ఉదయం 7 గంటల నుంచే కదిలిన ఓటర్లు
- సమయం ముగిసినా 172 కేంద్రాల్లో బారులు
- పలుచోట్ల కొద్దిసేపు ఈవీఎంల మొరాయింపు
- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతం
- ఊపిరిపీల్చుకున్న యంత్రాంగం
- స్ట్రాంగ్ రూముల్లో అభ్యర్థుల భవితవ్యం
- ఈ నెల 3న ఓట్ల లెక్కింపు
- గెలుపోటముల అంచనాల్లో నేతలు తలమునకలు
- ఎల్లుండి దాకా ఎదురుచూపులే



అసెంబ్లీ ఎన్నికల సమరం ముగిసింది. ఇక కౌంటింగ్ మాత్రమే మిగిలి ఉన్నది. గురువారం పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. చెదురుమదురు ఘటనలు మినహా అంతటా ప్రశాంతంగా పూర్తయింది. 12 నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 దాకా.. కొన్ని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా మంథని నియోజకవర్గంలో నాలుగు గంటల దాకా ఓటింగ్ సాగింది. సమయం దాటినా దాదాపు 172 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు బారులు తీరడంతో అదనంగా ఒకటీ రెండు గంటల పాటు కొనసాగించాల్సి వచ్చింది. గతంతో పోలిస్తే ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలోనూ పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో నాలుగు జిల్లాల యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నది. ఓటింగ్ తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూంల్లో భద్రపరచగా, ఆయా పార్టీల అభ్యర్థులు గెలుపోటముల అంచనాల్లో మునిగి తేలుతున్నారు. ఆదివారం ఓట్ల లెక్కింపు ఉండనుండగా, ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

- కరీంనగర్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



సిరా గుర్తును చూపుతున్న యువతులు

..6లో



## కేసీఆర్ పాలనపై సంపూర్ణ విశ్వాసం

ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

## విజయం మనదే

- ప్రజలంతా నా వెంటే ఉన్నరు
- బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

.. 3లో



మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

## పోలింగ్ ప్రశాంతం

'జిల్లాలోని 927 కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాలేదు. సాయంత్రం పోలింగ్ సామగ్రిని కట్టుదిట్టమైన భద్రత మధ్య స్ట్రాంగ్ రూంలకు తరలించామని' ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. గురువారం సాయంత్రం ధర్మపురి పట్టణంలోని పోలింగ్ కేంద్రం వద్ద భద్రత చర్యలను పరిశీలించి, సిబ్బందికి సూచనలు చేశారు.

- ధర్మపురి, నవంబర్ 30

## ఓటేసిన ప్రముఖులు

- గోదావరిఖనిలో ధర్మపురి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- జగిత్యాల అంతర్గాంలో జగిత్యాల అభ్యర్థి సంజయ్ కుమార్
- మెట్‌పల్లిలో కోరుట్ల అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల
- బూరుగుపల్లిలో చొప్పదండి అభ్యర్థి సుంకె, కోనరావుపేట మల్కపేటలో చల్మెడ లక్ష్మీనరసింహారావు

.. 8లో